పవర్ లిఫ్టింగ్ పోటీల విజేతకు అభినందనలు

క్రీడాకారుడు వంశీ, అసోసియేషన్ సభ్యులను అభినందిస్తున్న ఎంపీ పోరిక బలరామ్‌నాయక్

బూర్గంపహాడ్(భద్రాచలం), సెప్టెంబరు 12: ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో దేశానికి బంగారుపతకం సాధించిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన క్రీడాకారుడు మోడెం వంశీని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్ అభినందించారు. యూరఫ్ ఖండం మల్టాలో ఆగస్టు 28 నుంచి సెప్టెంబరు 3వ తేదీ వరకు జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఇండియాకు బంగారు పతకం సాధించాడు. అక్టోబర్ 4 నుంచి 13వ తేదీ వరకు సౌత్ ఆఫ్రికా సన్‌సిటీలో జరిగే కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు వంశీ ఎంపిక కావడంతో జిమ్ కోచ్ రామిరెడ్డి, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బోగాల శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి జీవీ రామిరెడ్డి, ఉపాధ్యక్షుడు శివ రామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి, వెంకటకృష్ణాజి పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభం

జూలూరుపాడు, సెప్టెంబర్ 12: మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ సెకండరీ పాఠశాలలో మండలస్థాయి పాటసాళ క్రీడాపోటీలను గురువారం ఘనంగా ప్రారంభించారు.ఈకార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి గుగులోత్ వెంకట్, ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి,సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎంపీవో తులసీరాం పాల్గొన్నారు.గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.గెలుపొందిన వారిని డివిజన్ స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేసినట్లు క్రీడల కన్వీనర్ లక్ష్మీనర్సయ్య పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయి 'ఖోఖో'కు గురుకులం విద్యార్థులు

దమ్మపేట రూరల్, సెప్టెంబర్ 12: రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీలకు దమ్మపేట గిరిజన గురుకుల విద్యార్థులు ఇద్దరు ఎంపికయ్యారు. కల్లూరులో బుధవారం ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి వీరరాఘవయ్య ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో బి.సాదిక్ (7వ తరగతి), కె.జస్వంత్ (7వ తరగతి) ఎంపికయ్యారు. హైదరాబాద్‌లోని మౌలాలిలో శుక్రవారం నుంచి జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ అభియాన్

పినపాక, సెప్టెంబర్ 12. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చేగర్శల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సీడీపీవో జయలక్ష్మి పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు పోషకాహారం గురించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సోనా, అలివేలు, సావిత్రి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లకు ముగిసిన శిక్షణ

రామవరం, సెప్టెంబర్ 12: సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లలో పనిచేస్తున్న వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లకు రుద్రంపూర్ ఆర్‌సీవోఏ క్లబ్‌లో ఈ నెల 2న ప్రారంభమైన ఓరియెంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం గురువారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, డీజీఎం (పర్సనల్) శివకేశవరావు, ఎంవీటీసీ మేనేజర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారుల పర్యటన

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 12: వ్యవసాయ శాఖ అధికారులు గురువారం మండలంలోని సింగభూపాలెం, బేతంపూడి, జామ్లాతండాల్లో పర్యటించారు. తోగువాగు పరీవాహక ప్రాంతాల్లోని పంటలను పరిశీలించారు.

'ఏచూరి'కి నివాళి

టేకులపల్లి, సెప్టెంబర్ 12: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గురువారం మృతిచెందారు. టేకులపల్లిలో ఆయన చిత్రపటానికి సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుగులోత్ రాంచందర్, ఎజ్జు భాస్కర్, గుగులోత్ శ్రీను, వాసం భద్రయ్య, వీరన్న, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సీజీ సరిహద్దు గ్రామాల్లో గ్రామసభలు

పర్ణశాల, సెప్టెంబర్ 12: ఛత్తీస్‌గఢ్ సరిహద్దు గ్రామాల్లో తహసీల్దార్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభలు నిర్వహించారు. దబ్బనూతల, కమలాపురం, కొత్తూరు గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు.

కృష్ణసాగర్‌లో వైద్యశిబిరం

సారపాక, సెప్టెంబరు 12: మండలంలోని కృష్ణసాగర్ పంచాయతీ బత్తులనగర్‌లో గురువారం మోరంపల్లిబంజర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యసిబ్బంది రోగులకు వైద్య, రక్తపరీక్షలు చేసి మందులు అందజేశారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 12: మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేటకు చెందిన శీలంశెట్టి లక్ష్మి(65) అనారోగ్యంతో గురువారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ బాధిత కుటుంబ సభ్యులకు దహన సంస్కారాలకు రూ.3వేలు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
CHANGE OF NAME
★I, KALEEM JANAIAH, S/o. YAKAIAH, R/o. 3-57/4, Maddivarigudem, Thirdals, Khammam,TS, Have changed my name as,KALLEM JAN REDDY, S/o. YAKAIH
NT-336717

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కౌశిక్‌రెడ్డిపై దాడికి ఖండన

జూలూరుపాడు, సెప్టెంబర్ 12: బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై హైదరాబాద్‌లో గురువారం జరిగిన దాడిని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు ఖండించారు. ఈ మేరకు ఆయన ప్రకటన చేశారు.

ఎంపీ పర్యటన

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 12: మండలంలోని గంగదేవిగుప్ప, జగన్నాథపురంలో గురువారం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి పర్యటించారు. దంతెలబోర-గంగదేవిగుప్ప గ్రామంలో ఇటీవల కిన్నెరసాని వరదలో కొట్టుకుపోయిన జారే సాయి కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

గణేశ్ మండపాల వద్ద పూజలు, అన్నదానాలు

సారపాక: గణేశుడికి పూజలు చేస్తున్న ఎస్సై రాజేశ్, అశ్వాపురం: అన్నదానం చేస్తున్న తహసీల్దార్ స్వర్ణ, గుండాల: అన్నదాన చేస్తున్న నిర్వాహకులు

అశ్వాపురం, సెప్టెంబరు 12: మండలంలోని మొండికుంట గ్రామంలోగల భద్రాచలం రోడ్ రామగిరి భాస్కర్ హోటల్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద తహసీల్దార్ స్వర్ణ మహాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామగిరి భాస్కర్, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి, మేడవరపు సుధీర్, మన్మధరెడ్డి, చిట్యాల సత్యం, జాలె రవీందర్‌రెడ్డి, రంగయ్యనాయుడు, వెంకటరెడ్డి, దర్గయ్య, సైదులు, ఏకాంబరం, సతీష్, భక్తులు పాల్గొన్నారు.

గుండాలలో..

గుండాల, సెప్టెంబర్ 12: గణేశ్ నవరాత్రుల వేడుకల్లో భాగంగా గురువారం గుండాలలోని జీసీసీ సెంటర్‌లో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సారపాకలో..

సారపాక, సెప్టెంబరు 12: మండల కేంద్రంలోని బూర్గంపహాడ్ సీతారామాంజనేయస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక మండపం వద్ద ఎస్సై రాజేష్ గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవకమిటీ, శ్రీసీతారామాంజనేయ

బూర్గంపహాడ్: వినాయకుడి నిమజ్జన శోభాయాత్రలో యువతీ యువకులు

యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై ప్రారంభించారు. కమిటీ బాధ్యులు ఎస్సైను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీల నిర్వాహకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

తాళ్లగొమ్మూరులో...

మండలంలోని తాళ్లగొమ్మూరులోని మహాలక్ష్మమ్మ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో మహిళలు గరికపూజ నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

గణేషుడికి నిమజ్జనం..

బూర్గంపహాడ్ (భద్రాచలం), సెప్టెంబరు 12: భద్రాచలం డివిజన్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విద్యుత్ గణేషుడిని గురువారం పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. ట్రాన్స్‌కో డీఈ జీవన్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ విద్యుత్ గణేష్ నిమజ్జన శోభాయాత్ర కోలాటాలు, డ్యాన్సులతో వైభవంగా సాగింది. కార్యక్రమంలో ఏడీ వేణు, ఏఈలు రాజారావు, రోహిణి, జ్యోతి, యూనియన్ నాయకులు బొల్లి వెంకట్రాజు, కొలగం రమేష్, భూక్యా రామకృష్ణ, విద్యుత్ గణేష్ మండలి కమిటీ సభ్యులు త్రినాథ్‌రెడ్డి, సర్వేశ్వరరావు, ఏడుకొండలు, జగన్మోహనరెడ్డి, కూనరాజు శ్రీనివాస్, అభినయ్, రాఘవేందర్‌రావు, అశోక్, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సున్నంబట్టిలో..

పర్ణశాల, సెప్టెంబర్ 12: వినాయక చవితి నవరాత్రులు పురస్కరించుకొని ఆరోరోజు గురువారం మండలంలోని సున్నంబట్టి గ్రామంలో గణేష్ నిమజ్జనం చేశారు. మధ్యాహ్నం అన్నదానం అనంతరం గ్రామంలో మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించి వినాయకుడిని గోదావరి నదిలో నిమజ్జనం చేశారు.

సీఎంకు పోస్టుకార్డులు

రామవరం, సెప్టెంబర్ 12: కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో రుద్రంపూర్‌లోని సివిక్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు తమ సమస్యలపై సీఎంకు పోస్టుకార్డులు రాశారు. యూనియన్ అధ్యక్షుడు రాసూరి శంకర్ మాట్లాడుతూ... ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎన్ని యూనియన్లు మారినా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సంఘం అధ్యక్షుడు రాసూరి శంకర్, నాయకులు గూడెల్లి యాకయ్య, షకీల్, చిట్టిబాబు, సాయి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు దివ్యాంగులకు బస్‌పాస్‌లు

ఆళ్లపల్లి, సెప్టెంబర్ 12: ఆళ్లపల్లిలో దివ్యాంగులకు శుక్రవారం బస్సు పాసులు ఇస్తామని ఆర్టీసీ డిపో మేనేజర్ మలగం దేవేందర్‌గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్‌లు, ఒక పాస్ ఫొటో, రూ.40 తీసుకురావాలన్నారు.

సీమంతాలు, అక్షరాభ్యాసాలు

దమ్మపేట, సెప్టెంబర్ 12: మండలంలోని లంకాలపల్లి, అంకంపాలెం, ఎర్రగుంపు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ అధికారులు గురువారం గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత

టేకులపల్లి, సెప్టెంబర్ 12: మండలంలెని కుంటల్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు సౌండ్ సిస్టంను స్థానిక ఆర్ఎంపీ పాషా గురువారం అందజేశారు. ఆయనకు హెచ్ఎం దేవ్‌సింగ్, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

ఐద్వా మండల కమిటీ ఎన్నిక

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 12: మండలంలోని నందిపాడు గ్రామంలో గురువారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) మండల మహాసభ జరిగింది. నూతన కమిటీని ఎన్నుకుంది. అధ్యక్షురాలిగా మడకం సత్యవతి, కార్యదర్శిగా తగరం నిర్మల, ఉపాధ్యక్షురాలిగా మానుకొండ సత్యవతి, సహాయ కార్యదర్శులుగా మొడియం తిరుపతమ్మ, పట్టెల మంగ, మరో 10 మంది సభ్యులుగా ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శి మండలపు జ్యోతి, నాయకులు సారిన కాంతమ్మ, వాసం తిరుపతమ్మ, మడకం వెంకమ్మ, బూదేమ్మ తదితరులు పాల్గొన్నారు.

లైంగికదాడి చేసిన వ్యకిపై చర్యలు తీసుకోవాలి

ఆళ్లపల్లి, సెప్టెంబర్ 12: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీ మహిళపై లైంగికదాడి చేసి చిత్రహింసలకు గురిచేసిన వ్యకిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మహిళలకు ఎన్ని చట్టాలున్నా అన్యాయమే జరుగుతుందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పంట నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

మాట్లాడుతున్న ఎంబీ నర్సారెడ్డి

సారపాక, సెప్టెంబరు 12: ఇటీవల వరదలకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎంబీ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం బూర్గంపహాడ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర బృందాలు నష్టపరిహారాన్ని అంచనా వేస్తున్న సందర్భంగా ఎకరానికి రూ.20వేల చొప్పున పరిహారం ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.10వేలు ఏ మాత్రం సరిపోవన్నారు. పశువులు, మేకలు, గొర్రెలు చనిపోయిన వాటికి పరిహారం ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇంతవరకు బాధితులకు పరిహారం ఇవ్వలేదన్నారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, నాయకులు పాండవుల రామనాథం, పాపినేని సరోజిని, అబిదా, బయ్యా రాము, గుంటక కృష్ణ, రాయల వెంకటేశ్వర్లు, కనకం వెంకటేష్, అజయ్‌కుమార్, కందుకూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత'

మాట్లాడుతున్న అన్నవరపు కనకయ్య

చంద్రుగొండ, సెప్టెంబర్ 12: ఎన్నికల హామీలన్నీ అమలు చేయని, వరద బాధితులను ఆదుకోవడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. పార్టీ స్థానిక కార్యాలయంలో గురువారం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాసమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని, కేవలం గత ప్రభుత్వంపై ఆరోపణలతోనే కాలం గడపాలని చూస్తున్నదని విమర్శించారు. , రైతులందరికీ బేషరతుగా రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలలో అన్నింటినీ అమలు చేయకపోతే ప్రజాఉద్యమం చేపడతామని హెచ్చరించాడు. నాయకులు రామడుగు వెంకటాచారి, పెద్దిని వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, కాకా సీత, గాలి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

సదస్సులో మాట్లాడుతున్న బెక్కంటి శ్రీనివాసరావు

దుమ్ముగూడెం, సెప్టెంబరు 12: మండలంలోని నరసాపురం గ్రామంలో సూదిరెడ్డి నాగిరెడ్డి, ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'కౌమార విద్య, ఎయిడ్స్'పై వైద్యశాఖ ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో మండల నోడల్ అధికారి ఏవీ రామారావు మాట్లాడుతూ కౌమారదశలో కలిగే మార్పులు, వ్యక్తిగత పరిశుభ్రత, ఎయిడ్స్ ఎలా సోకుతుంది...నివారణ మార్గాలేమిటి అనే అంశాలపై అవగాహన కల్పించారు. సదస్సులో పీహెచ్‌సీ వైద్యులు సుభాష్, సూపర్‌వైజర్ బాయమ్మ, ఏఎన్ఎంలు ధనలక్ష్మి, పూర్ణ, ఉపాధ్యాయులు రత్నకుమారి, తిరుపతిరావు, పీ విజయబాబు పాల్గొన్నారు.

వెంగళరావు ప్రాజెక్టుకు ఏడాదిలో అలుగు

అలుగు వద్ద నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజినీర్‌తో ఎమ్మెల్యే ఆదినారాయణ

చంద్రుగొండ, సెప్టెంబర్ 12: వచ్చే ఏడాది వ్యవసాయ సీజన్ నాటికి వెంగళరావు ప్రాజెక్టుకు అలుగు నిర్మించి, రైతులకు సాగు నీరు అందిస్తామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హామీ ఇచ్చారు. మండలంలోని సీతాయిగూడెం గ్రామంలో వెంగళరావు ప్రాజెక్టును నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసరెడ్డితో కలిసి గురువారం పరిశీలించారు. రైతులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుతానికి తాత్కాలిక మరమ్మతులు చేపడతామన్నారు. నీటి పారుదల శాఖ ఈఈ అర్జున్, డీఈ కృష్ణశంకర్, ఏఈ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

బూర్గంపహాడ్(భద్రాచలం), సెప్టెంబరు 12: భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధాన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

రామయ్యను దర్శించుకున్న జాయింట్ కలెక్టర్

భద్రాద్రి సన్నిధిలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాలరావు దంపతులు

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామిని జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాలరావు దంపతులు గురువారం దర్శించుకుని పూజలు చేశారు. ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికి గర్భగుడిలో పూజలు చేశారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం ఆలయంలోని శ్రీలక్ష్మీతాయారు అమ్మవారిని, శ్రీఅభయాంజనేయస్వామిని దర్శించుకున్నారు.

మన ఆరోగ్యం.. మన చేతుల్లోనే

మాట్లాడుతున్న సీడీపీవో లక్ష్మీప్రసన్న

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 12: మన ఆరోగ్యం.. మన చేతుల్లోనే ఉందని ఐసీడీఎస్ సీడీపీవో లక్ష్మీప్రసన్న అన్నారు. మండలంలోని రేగళ్లతండా ఆశ్రమ పాఠశాలలో గురువారం పోషకాహార వారోత్సవంలో ఆమె మాట్లాడుతూ.. కౌమార దశ బాల బాలికలకు పౌష్టికాహారం అత్యంత ప్రధానమని చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పోషకాహారాన్ని పిల్లలు, బాలింతలు, తల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. సూపర్‌వైజర్ రమాదేవి, హెచ్ఎం వైకేడీ భవాని, డీసీపీయూ కౌన్సిలర్ కల్యాణి, హెల్త్ డిపార్ట్‌మెంట్ సూపర్‌వైజర్ శకుంతల, ఏఎన్ఎం నీలా, పంచాయతీ కార్యదర్శి మహ్మద్ ఇస్మాయిల్, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఐదు లక్షల నగదుతో అలంకరణ

నగదుతో అలంకరించిన మండపంలో వినాయకుడు

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 12: మండలంలోని పాండురంగాపురం రామాలయం మండపంలో వినాయకుడిని భక్తులు.. గురువారం రూ.5 లక్షలతో అలంకరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీకాంత్, భరత్ రెడ్డి, పవన్‌కుమార్, భాస్కర్, చందు, ఫణి, కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.

చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే పాయం

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 12: ఇటీవల కురిసిన వర్షాలకు ముందుపునకు గురైన బాధితులకోసం ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం బాధితుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 2030 కుటుంబాలు ముంపునకు గురైనట్లు అధికారులు నిర్ధారించారన్నారు. బాధితులకు ఆర్థిక సాయం అందించడంలో ప్రభుత్వం ముందుందన్నారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడికి 51 రకాల ప్రసాదాలు

వినాయకుడికి 51 రకాల ప్రసాదాలు చేసిన మహిళా భక్తులు

కొత్తగూడెం అర్బన్, సెప్టెంబర్ 12: మున్సిపాలిటీ పరిధిలోని బూడిదగడ్డ బస్తీ మహిళలు 51 రకాల ప్రసాదాలు వినాయకుడికి నివేదన చేశారు. స్థానిక మహిళలందరూ కలిసి 51 రకాల ప్రసాదాలతో స్వస్తిక్ ఆకారంలో వాటిని పేర్చి తమ భక్తిని చాటుకున్నారు.

వర్షాలకు కూలిన ఇల్లు

పినపాక, సెప్టెంబర్ 12: మండలంలోని ఏడూళ్లబయ్యారం పంచాయతీ పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గ్రామానికి చెందిన గాదె తాతారావుకు చెందిన ఇల్లు గురువారం ఒక్కసారిగా కూలి నేలమట్టమైంది. ఇల్లు కూలే సమయంలో ఇంట్లో కుటుంబస భ్యులెవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఇల్లు కూలడంతో ఇంట్లో ఉన్న సామగ్రి ధ్వంసమైందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తనకు ఇల్లు మంజూరుచేసి ఆదుకోవాలని బాధితుడు తాతారావు కోరారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

నిందితుడిని, వాహనాలను చూపుతున్న పోలీసులు

దమ్మపేట, సెప్టెంబర్ 12: ద్విచక్ర వాహనాల చోరీ కేసుల్లో నిందితుడిని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. అతని నుంచి మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనపర్చుకున్నారు. ఎస్సై సాయికిషోర్‌రెడ్డి తెలిపిన వివరాలు.. దమ్మపేటలోని మార్కెట్ యార్డ్ సమీపంలో నివాసముంటున్న గోలి నాగరాజు, గ్రామాల్లో ద్విచక్ర వాహనాలను చోరీ చేసి, విక్రయింగా వచ్చిన డబ్బుతో జల్సాగా బతుకుతున్నాడు. దమ్మపేటలో గురువారం అనుమానాస్పదంగా కనిపించిన అతడిని హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరెడ్డి, కానిస్టేబుల్ లక్ష్మణ్ పట్టుకుని స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించారు. అతడు తన వ్యక్తిగత వివరాలను, నేర చరిత్రను బయటపెట్టాడు. ఇటీవల చోరీ చేసిన మూడు ద్విచక్ర వాహనాలను అతని నుంచి పోలీసులు స్వాధీనపర్చుకున్నారు. నాగరాజును అరెస్ట్ చేసి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇద్దరి ఆత్మహత్య

కుటుంబ కలహాలతో ఒకరు..
అనారోగ్య కారణాలతో మరొకరు..

చంద్రుగొండ, సెప్టెంబర్ 12: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని తిప్పనపల్లి గ్రామస్తుడైన తాపీ మేస్త్రీ సయ్యద్ జిలాని(48)-నసీమా దంపతుల మధ్య కొన్నాళ్ల నుంచి తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, కొద్ది రోజుల క్రితం ఆమె, అదే గ్రామంలోగల తన పుట్టింటికి వెళ్లి అక్కడే ఉంటున్నది. దీనిని తట్టుకోలేని జిలాని, బుధవారం రాత్రి తన ఇంటి ఆవరణలోని చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దంపతులకు ఓ కుమార్తె ఉంది. జిలాని కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో ఎస్సై జి.స్వప్న కేసు నమోదు చేశారు. మృతుదేహాన్ని పోస్టుమార్టం కోసం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

అనారోగ్య కారణాలతో మరొకరు..

చంద్రుగొ